


## హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

# యేసు రక్తము

**మూలవాక్యము:– మత్త 26:28**

ఇది నా రక్తము, అనగా పాప క్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న **నిబంధన రక్తము.**

యేసు రక్తము అనేది మనపాప విమోచనకి, క్షమాపణకి ఆధారమైన రక్తము. కల్వరి సిలువలో ఆయన చిందించిన రక్తము ద్వారా సాతానుకు బానిసలుగా ఉన్న మనలను విలువ పెట్టి కొనియున్నాడు.

1పేతు 1:18,19

పితృపారంపర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్తము చేత, అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా.

కాబట్టి మనము మన సొత్తు కాదు, దేవుని సొత్తు. (1కొరింథీ 6:19,20) మన విలువ ఆయన రక్తము. ఆయన రక్తము మన కోసం ఏమేమి చేస్తుందో వాక్యములో చూద్దాం.

**1. మనలను కడిగి పవిత్రులనుగా చేయును:– 1 యోహాను 1:7**

అయితే ఆయన వెలుగులో నున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల మనము అన్యోన్య సహవాసము గల వారమై యుందుము; అప్పుడు అయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును.

**2. పరిశుద్ధ పరచును:– హెబ్రీ 13:12**

కావున యేసు కూడా తన స్వరక్తము చేత ప్రజలను పరిశుద్ధ పరచుటకై గవిని వెలుపట శ్రమ పొందెను.

**3. పాపముల నుండి విడిపించెను:– ప్రకటన 1:6**

మనలను ప్రేమించుచు తన రక్తము వలన మన పాపముల నుండి మనలను విడిపించిన వానికి మహిమయు ప్రభావమును యుగయుగములు కలుగును గాక, ఆమెన్. ఆయన మనలను తన తండ్రియగు దేవునికి ఒక రాజ్యము గాను యాజకులను గాను జేసెను.

**4. నీతిమంతులుగా తీర్చును:– రోమా 5:9**

కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రత నుండి రక్షింపబడుదుము.

**5. విజయమునిచ్చును:– ప్రకటన 12:11**

వారు గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్యమును బట్టియు వానిని జయించియున్నారు గాని, మరణము వరకు తమ ప్రాణములను ప్రేమించిన వారు కారు.

**6. నిత్యజీవము నిచ్చును:- యోహాను 6:54**

నా శరీరము తిని నా రక్తము త్రాగు వాడే నిత్యజీవము గలవాడు; అంత్య దినమున నేను వానిని లేపుదును.

**7. పరిశుద్ధ స్థలములో ప్రవేశం:- హెబ్రీ 10:20**

ఆయన రక్తము వలన పరిశుద్ధ స్థలము నందు ప్రవేశించుటకు మనకు ధైర్యము కలిగియున్నది గనుకను,

**8. సంధి చేసి తండ్రితో సమాధానపరచును:- కొలస్సి 1:20**

ఆయన సిలువ రక్తము చేత సంధి చేసి, ఆయన ద్వారా సమస్తమును, అవి భూలోకమందున్నవైనను, పరలోకమందున్నవైనను, వాటినన్నిటిని ఆయన ద్వారా తనతో సమాధానపరచుకొనవలెననియు తండ్రి అభీష్టమాయెను.

**9. అపరాదములను క్షమించును:- ఎఫెస్సి 1:7**

దేవుని కృపా మహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియుని యందు ఆయన రక్తము వలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది.

**10. విమోచన కలిగించును:- ఎఫెస్సి 1:7**

దేవుని కృపా మహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియుని యందు ఆయన రక్తము వలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది.

**11. మనస్సాక్షి శుద్ధి చేయును:- హెబ్రీ 9:14**

నిత్యుడగు ఆత్మ ద్వారా తన్ను తాను దేవునికి నిర్దోషినిగా అర్పించుకొనిన క్రీస్తు యొక్క రక్తము, నిర్జీవ క్రియలను విడిచి జీవము గల దేవుని సేవించుటకు మీ మనస్సాక్షిని ఎంతో యెక్కువగా శుద్ధిచేయును.

**12. దేవునికి సమీపస్థులుగా చేయును:- ఎఫెస్సి 2:13**

అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తు యేసు నందు క్రీస్తు రక్తము వలన సమీపస్థులైయున్నారు.

**ముగింపు:-**

ఏ బేధమును లేదు అందరు పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. (రోమా 3:23) కాబట్టి మీరంత పాప విమోచన పొంది, దేవుడు అనుగ్రహించు మహిమను పొందుకోవాలని, ఆయన ప్రాణ త్యాగాన్ని, ఆయన కార్చిన నిష్కళంకమైన, నిర్దోషమైన, పరిశుద్ధమైన రక్తం మన కోసమే అని గుర్తించాలని మా ప్రార్థన. అట్టి కృప పరిశుద్ధాత్మ దేవుడు దయ చేయును గాక. ఆమేన్....